తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

సంపుటి : 22 సంచిక : 298 | శనివారం అక్టోబర్ 05 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

**ఆసుపత్రి నుంచి సూపర్ స్టార్ రజనీకాంత్ డిశ్చార్జ్..**

8 లో..

**ఇదండీ..కబురు..**






## నామినేటెడ్ పదవులు, సర్పంచ్ ఎన్నికలపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

- నాగన్న చెరువు (రహత్ నగర్) నుండి రాష్ట్ర అధ్యక్షునిగా ఎదిగాను..
- నాదేవుడు డి శ్రీనివాస్ ..
- నన్ను ప్రోత్సహించి రాజకీయాల్లోకి తెచ్చిన పెద్దలు నా గురువు డీఎస్..
- 27 ఏళ్ల వయసులో నాకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చింది కాంగ్రెస్..
- రాజకీయాల్లో వెనక్కి తిరిగి చూసుకోకుండా కష్టపడుతూ వెళ్తే తప్పకుండా మంచి అవకాశం వస్తుంది..
- నా ముప్పై ఏళ్ల కష్టంలో
- నా ముప్పై ఏళ్ల కష్టకాలంలో ఎన్నో ఒడిదొడుగులు ఎదుర్కొన్నా కాంగ్రెస్ అధిష్టానం వడ్డీతో సహా ఈ పీఠం కట్టబెట్టింది..
- పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నందుకు ఈ జిల్లా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలి...

**కబురు బ్యూరో: ,హైదరాబాద్ అక్టోబర్ 4**

ఎలాంటి రాజకీయ నేపథ్యంలో లేని ఓ బీసీ బిడ్డకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు దక్కడం కేవలం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం అవుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు దక్కుతుంది అనడానికి తానే ఓ ఉదాహరణ అన్నారు. పీసీసీ సారథి హోదాలో తొలిసారి సొంత జిల్లా నిజామాబాద్ కు వచ్చిన సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు హాజరైన ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పీసీసీ చీఫ్ అవుతానని తాను కలలో కూడా ఊహించలేదని కానీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జు ఖర్గే, ప్రియాంక గాంధీ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానన్నారు.

మిగతాది 2 లో






## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..

### మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు..!

# రూ.826 కోట్లతో..

## కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్.. మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. KBR పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు.యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు.405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్

2 లో

## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు..

# మోసగాడు

- తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు
- రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు



2 లో

**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

దసరా పండుగలోపు రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. అవసరమైతే దసరా పండుగ తర్వాత ఢిల్లీకి పోయి రాహుల్ గాంధీ ఇంటి ముందు కూడా ధర్నా చేస్తాం. వరంగల్ డిక్లరేషన్‌లో మాటిచ్చిన ప్రకారం.. రుణమాఫీ చేస్తావా.. చెయ్యవా.. అని రాహుల్ గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి మీకు రుణమాఫీ చేయిస్తాను. విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. మీరు ధైర్యంగా ఉండండి అని రైతులకు హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం మాటలు నమ్మి రూ. 2 లక్షలపైన అప్పు కడితే రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చేయ్. రైతుల మీద మిత్తి పడుతున్నది. నువ్వు మాఫీ చెయ్యకుంటే పరిస్థితి ఏం కావాలి..? రెండు లక్షల రుణమాఫీ కాలేదని మహబూబాబాద్‌లో రవి ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు.

## అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

## ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు

- గ్రూప్ 1పై హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు
- గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై పిటీషన్లపై విచారణ



**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని పేర్కొంటూ జి దామోదర్‌రెడ్డితోపాటు వికారాబాద్, యాదాద్రి, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మరో అయిదుగురు ఈ పిటీషన్లను దాఖలు చేశారు. అంతేకాకుండా తాజాగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ సమయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది కీలక విషయాలను ధర్మాసనానికి తెలియజేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల కీపై అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్ట్‌ల వారీగా నిపుణుల కమిటీకి పంపి, వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు

మిగతాది 2 లో

## ధరణి పోర్టల్ రద్దు..

## త్వరలో కొత్త చట్టం

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది..

2 లో

## ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు

- బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..
- కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన
- కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన, కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన అని సూర్యాపేట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.

02

## నాకెలాంటి మినహాయింపులూ వద్దు: సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ



**కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 4**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దని అందులో పేర్కొన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు."మీరు, నేను కలుగజేసుకోకుండా చట్టాన్ని తన పని తాను చేసుకుని పోనిద్దాం.

2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# వాయు కాలుష్యంపై మొద్దునిద్ర

దేశ రాజధానిలో 60 శాతం అధికంగా కుంభవృష్టి కురిపించి, వారంరోజులు ఆలస్యంగా నైరుతీ రుతుపవనాలు నిష్క్రమించాయో లేదో అక్కడి వాయు కాలుష్యంపై యథాప్రకారం చర్చ మొదలైంది. వాయు నాణ్యత మెరుగుదలకు తీసుకున్న చర్యలేమిటని గురువారం సర్వోన్నత న్యాయస్థానం హరియాణా, పంజాబ్ ప్రభుత్వాలను నిలదీసింది. వాయు కాలుష్యం ఉగ్రరూపం దాలుస్తోందని, రైతులు పంట వ్యర్థాలు తగులబెట్టకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించింది.గోధుమ పంట చేతికొచ్చాక వ్యర్థాలను తొలగించటం ఖర్చుతో కూడుకున్నదన్న కారణంతో రైతులు అక్కడే తగలబెడతారు. ఆ మంటలకు పంటభూమిలోని పోషకాలు, పంటలు ఏపుగా పెరగడానికి తోడ్పడే సూక్ష్మజీవులు నశిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ వ్యర్థాలను సేకరించి ఇతరేతర పదార్థాలతో మిశ్రమం చేసి సేంద్రియ ఎరువుగా మార్చవచ్చని సూచిస్తున్నారు. కానీ దీన్ని రైతులకు చేరేయ టంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి.రైతులకయ్యే వ్యయాన్ని భరిస్తే ఈ సమస్య చాలావరకూ తగ్గుతుందని గతంలో సుప్రీంకోర్టు ఢిల్లీ, పంజాబ్, హరియాణాలకు సలహా ఇచ్చింది. కానీ పట్టించుకున్నవారేరి? దానిసంగతలావుంచి సుప్రీం సూచనతో ఏర్పాటైన కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) సమావేశాలే సక్రమంగా జరగటం లేదు. ఆగస్టు నెలాఖరున జరిగిన కమిషన్ సమావేశానికి 11 మంది సభ్యుల్లో అయిదుగురే హాజరయ్యారంటే…అందులో పంట వ్యర్థాల విషయంపై చర్చించనేలేదంటే కమిషన్ తీరుతెన్నులెలా వున్నాయో అర్థం చేసుకోవచ్చు.ఢిల్లీలో సాధారణంగా అక్టోబర్ మధ్యనుంచి వాయు కాలుష్యం పెరగటం మొదలై నవంబర్ నాటికి ఉగ్రరూపం దాలుస్తుంది. పర్యవసానంగా నగర జీవితం అస్తవ్యస్తమవుతుంది. పాఠశాలల పనివేళలు మార్చటం, ప్రభాతవేళ ఆరుబయట వ్యాయామాలు చేయొద్దని పౌరులకు సూచించటం వంటివి మొదలవుతాయి. వాయు కాలుష్యానికి మూలం ఎక్కడుందో గుర్తించటానికే దీర్ఘకాలం పట్టగా, అనంతర చర్యలైనా చురుగ్గా ముందుకు కదలటం లేదు. కాలుష్యంలో 70 శాతం వాటా వాహనాలదేనని ఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) తేల్చి కూడా చాన్నాళ్లయింది. ఆ తర్వాతి స్థానం పరిశ్రమలదేనని కూడా ఆ నివేదిక చెప్పింది. కానీ ఆ దిశగా పెద్దగా అడుగులు పడలేదు. మన దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమ శక్తిమంతమైనది. దాదాపు అయిదు లక్షల కోట్ల టర్నోవర్ గల ఆ పరిశ్రమ రెండున్నర కోట్లమందికి ఉపాధి కల్పిస్తోంది.అందువల్ల వాటి జోలికి పోయేందుకు ప్రభుత్వాలు సిద్ధపడవు సరికదా… వాహనాల అమ్మకాలు పెరగటానికి, ఆ పరిశ్రమల లాభార్జనకూ భిన్నరూపాల్లో తోడ్పాటునందిస్తాయి. మార్కెట్‌లోకొచ్చే వాహనాలు కాలుష్య కారకాలుగా ఉంటున్నాయని తేలినా నిర్లిప్తంగా ఉండిపోయిన సందర్భాలు గతంలో కోకొల్లలు. 2005 నుంచి అందుబాటులోకొచ్చిన బీఎస్ 3 (భారత్ స్టేజ్ 3) ప్రమాణాలున్న వాహనాలు అధికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని ఆరోపణలొచ్చినా చర్య తీసుకునేందుకు ఏ వ్యవస్థా సిద్ధపడలేదు. ఆ ప్రమాణాలతో విడుదలైన ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతోపాటు కార్లు, భారీ కమర్షియల్ వాహనాలపై చర్యలు తీసుకోలేదు. చివరకు సుప్రీంకోర్టే బీఎస్ 3 ప్రమాణాలున్న వాహనాల విక్రయాన్ని 2017లో నిషేధించింది. వీటి సంగతలావుంచి ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచటానికి అవసరమైన పథకాల రూపకల్పన సక్రమంగా ఉండదు.

## నామినేటెడ్ పదవులు, సర్పంచ్ ఎన్నికలపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి



2028 ఎన్నికల్లో రాష్ట్రంలో 90-100 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని,15 ఎంపీ స్థానాలు గెలుచుకుని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని ఏదైనా విషయంలో చివరి వరకు నాయకుల మధ్య పోటీ ఉన్నా హైకమండ్ నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పని చేస్తామన్నారు. మధుయాష్కీ గౌడ్ తనకు పెద్దన్నలాంటి వారన్నారు. రాజకీయంగా డీ.శ్రీనివాస్ తో తనకు విభేదాలు ఉన్నా ఆయన నాకు రాజకీయంగా గురువు అని, తనకు పదవి వచ్చిన సమయంలో ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలే అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పదవుల కన్నా పార్టీనే ముఖ్యం అని, పార్టీ ముందుకు వెళ్లాలంటే కార్యకర్తలే బలం అన్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి కార్యకర్తలను కూడా పదవులతో అలకరిస్తామన్నారు. పెద్దల సహకారంతో నేను కూర్పు చేయబోయే పీసీసీ, డీసీసీ కమిటీల్లో కనీసం 60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు చోటు ఉంటుందని ప్రకటించారు. ఈ రాష్ట్రంలో సోషల్ ఇంజినీరింగ్ జరగాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అని అందుకు అనుగుణంగా బీసీ కులగణన ప్రక్రియకు కసరత్తు జరుగుతున్నదన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. మేమంతా ప్రతి రోజు దేవుళ్లను పూజిస్తామని కానీ ఏనాడు దేవుడి పేరుతో ఓట్ల బిక్షాటన చేయలేదన్నారు. అసలు శ్రీరాముడికి బీజేపీ ఏం సంబంధం అని ప్రశ్నించారు. మతాల పేరుతో కులాల పేరుతో పోట్లాడి మన భవిష్యత్ ను నాశనం చేసుకుందామా? లేక అభివృద్దే ధేయంగా ముందుకు వెళ్తున్న సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ విధానంతో నడుద్దామా అని ప్రజలు ఆలోచించాలన్నారు. మతం, కులం వేలు రాజకీయం వేరు అని, బీజేపీ వేరు శ్రీరాముడు వేరన్నారు. మేమంతా శ్రీరాముడి భక్తులమే అన్నారు. కులం పేరుతో మోడీ, ప్రాంతం పేరుతో కేసీఆర్ రాజకీయాలు చేశారని విమర్శించారు.దేవుళ్ల పేరుతో రాజకీయం చేసే మోడీ గొప్పతనమేముందని ప్రశ్నించారు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్న బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమత్తారు. ఇప్పడి ముబ్బడిగా అప్పులు చేసిన కేసీఆర్ ఇప్పుడ అటకెక్కి కూర్చున్నాడని సెటైర్ వేశారు. ఆయనిప్పుడు ఫామ్ హౌస్ లో హ్యాపీగా ఉన్నాడని ధ్వజమెత్తారు. గాంధీ కుటంబం గురించి మాట్లాడుతున్న కేటీఆర్ కు ఆ అర్హత లేదన్నారు. త్యాగాల కుటుబం గాంధీ కుటుంబం అయితే దోచుకున్న కుటుంబం కేసీఆర్ దన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కట్టబెడితే కేసీఆర్ ఎక్కడున్నారు? కేటీఆర్, హరీశ్ రావు కొత్త అవతారం ఎత్తుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు

మొదటిపేజీ తరువాయి

జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ్యత్వ బీమా, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు ), ఎల్‌వోసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు ఇస్తారని నమ్మి ఓట్లేస్తే ఉన్న ఇల్లు కూలగొట్టే పరిస్థితి దాపురించిందన్నారు. రైతు భరోసా లేదు, ఉన్న రైతుబంధు ఇస్తలేరు. అభివృద్ధి చేతకాకనే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హామీలను గలికొదిలేసి అభివృద్ధిని ఆటకెక్కించారు. ప్రజల సమస్యలు పట్టకపోగా.. వాళ్లే ఇబ్బందులకు గురిచేస్తున్నరు.. అభివృద్ధి చేసిందెవరో, ఆగం చేస్తున్నదెవరో ప్రజలంతా గమనిస్తున్నరు. హంస పాలను, నీళ్లను వేరు చేసినట్లు ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్టీ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.

## ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

మొదటిపేజీ తరువాయి

పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈనెల 7వ తేదీత ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరం బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

మొదటిపేజీ తరువాయి

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే రేవంత్ రెడ్డి కనిపించడం లేదా..? రైతుల కన్నీళు చూస్తే రాతి గుండెలు కూడా కరుగుతాయి కానీ రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కరోనా సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆపి.. రైతులకు మాత్రం రైతుబంధు ఆపకుండా కేసీఆర్ నిధులు విడుదల చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది రైతు గుండె. అందుకే రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ చేశారు కేసీఆర్. అన్ని పంటలకు బోనస్ అని ఇప్పుడు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతాం. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నడు. పది నెలల్లో ఎన్ని ఇచ్చినవ్. కేసీఆర్ పరీక్షలు పెట్టిన 30,000 ఉద్యోగాలు తప్ప నువ్వు ఇచ్చిందేమీ లేదు. మిగిలిన రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు నింపుతావా..? డీఏలు ఇవ్వక ఉద్యోగులను మోసం చేసిండు. అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేసిండు. రైతులేవరు అధైర్య పడొద్దు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

## నాకెలాంటి మినహాయింపులూ వద్దు: సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నా. పార్టీ శ్రేయోభిలాషులు కొందరు మొదటి దశలో మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. రెండో దశలో సుందరీకరణ చేపడితే బాగుంటుందని మీకు సూచించాలని కోరారు. మూసీ సుందరీకరణపై మీ ఆసక్తి, సమర్థతను గమనించే.. ఇవి మీ దృష్టికి తీసుకురాలేదు. పేదలకు నష్టం లేకుండా మన ప్రభుత్వం చేపట్టే అన్ని పనులు స్వాగతిస్తున్నా. కొంత మంది నేతలు వారి స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని ప్రజలందరికీ తెలుసు. మీ ఆశయాలను దెబ్బతీసే కొంతమంది ప్రయత్నాలను నేను ఖండిస్తున్నా" అని కేవీపీ రామచంద్రరావు లేఖలో పేర్కొన్నారు.

## కాల్పులమోతతో దద్దరిల్లిన దండకారణ్యం.. 30మంది మావోయిస్టుల హతం

మొదటిపేజీ తరువాయి

ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ధృవీకరించారు.మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం ఉన్న ప్రదేశానికి భద్రతా దళాలు మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుకున్నప్పుడు, మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని దంతెవాడ ఎస్పీ చెప్పారు. ఘటన అనంతరం భద్రతా బలగాలు కూడా ఎదురు కాల్పులు జరిపాయని పోలీసు అధికారులు తెలిపారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లాలకు చెందిన ఉమ్మడి బలగాలకు, నక్సలైట్లకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని చెప్పారు. ఆ ప్రాంతంలో అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి.ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలంతా సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి మరింత సమాచారం ఆరా తీస్తున్నారు. బస్తర్ ప్రాంతంలోని సుక్మా జిల్లాలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు మావోయిస్టుల తాత్కాలిక శిబిరాన్ని కూల్చివేసి, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నాయి.

### అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

# ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు

మొదటిపేజీ తరువాయి

విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ హైకోర్టుకు నివేదించింది. మెయిన్స్ క్వాలిఫై అయిన వారికి త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని తెలిపింది. ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపించారు. గ్రూప్ 1 పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలు వచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించి, కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకుని రెండు ప్రశ్నలను తొలగించి కీని విడుదల చేశామని వివరించారు. ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసిన ఐదుగురిలో ఒక్కరే కమిషన్‌కు అభ్యంతరాలు తెలియజేసినట్లు తెలిపారు.మిగిలినవారు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా కోర్టును ఆశ్రయించారన్నారు. రెండోసారి నోటిఫికేషన్ జారీని సవాల్ చేసిన అభ్యర్థితో పాటు కీని సవాల్ చేసిన పిటిషనర్లలో ముగ్గురు మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రశ్నలకు విశ్లేషణాత్మకంగా ఆలోచించి సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఒకరిద్దరికి అర్థం కానంత మాత్రాన అవి తప్పులైనట్లు కాదన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని, ఈ పిటిషన్‌లను కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు. అయితే గురువారం కోర్టులో వాదనలు పూర్తికాకపోవడంతో తదుపరి విచారణను అక్టోబరు 4కి వాయిదా వేశారు. శుక్రవారం ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత కోర్టు అంతిమ నిర్ణయం ఏం చెబుతుందనేది వేచి చూడాలి.

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం.. మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు..!

మొదటిపేజీ తరువాయి

జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇన పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి.

### క్రీడాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్

మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

## నేడు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్,అక్టోబర్4**

నేడు ఉ"9.00 గం"ల నుండి సా" 5.00 గం"ల వరకు గోదావరిఖని చౌరస్తానందు నిరసన దీక్ష సింగరేణి ఉద్యోగులకు 2023-2024 సంవత్సరంలో సంస్థ మొత్తంగా రూ.4,701 కోట్ల నికర లాభం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2.289 కోట్లు కేటాయించగా మిగిలిన రూ.2,412 కోట్లు. ఇందులో 33% అనగా రూ.796 కోట్లను కార్మికులకు బోనస్ గా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16.9% మాత్రమే 41,387 సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని తెలిపారు. 2022-2023 సంవత్సరంలో నికర మొత్తం లాభం రూ.2.222 కోట్ల లాభం రాగా ఇందులో 32% రూ.711 కోట్ల రూపాయలను బోనస్ గా ప్రకటించినారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ"శ్రీ" కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు. మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం. రాష్ట్ర అధ్యక్షులు గౌ"శ్రీ, మిర్యాల రాజి రెడ్డి గారు నిర్ణయంతో. 2023-2024 సంవత్సరంలో రూ.4.701 కోట్ల రూపాయల నుండి 33% ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని చౌరస్తాలోని భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయంతో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ"మిర్యాల రాజి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ . పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ . మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ . మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య. పెద్దపల్లి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మరియు తెలంగాణ బొగ్గుగనీ కార్మిక సంఘం 11 డివిజన్లో సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు ఫిట్ కమిటీ నాయకులు టీబీజీకేస్ ముఖ్య నాయకులు సింగరేణి ఉద్యోగులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# యూట్యూబర్ హర్ష సాయిపై మరో ఫిర్యాదు

యూట్యూబర్ హర్ష సాయి పై మరో ఫిర్యాదు నమోదు అయింది. తనపై ట్రోలింగ్ చేయిస్తున్నాడని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు హర్ష సాయి బాధితురాలు ఫిర్యాదు చేసింది.ట్రోలింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ట్రోలింగ్ స్క్రీన్ షాట్లను పోలీసులకు ఇచ్చింది బాధితురాలు. అత్యాచార బాధితురాలైన తనపై హర్షసాయి ఉద్దేశపూర్వకంగా ట్రోలింగ్? చేయిస్తున్నాడని బాధితురాలు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.తనపై ఈ విధంగా సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్? చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆమె కోరారు. తనపై జరుగుతున్న ట్రోలింగ్?పై పలు స్క్రీన్? షాట్లు సైతం ఆమె పోలీసులకు సమర్పించారు. బాధితురాలి ఫిర్యాదుతో మరో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల అదే బాధితురాలు హర్షసాయి తనపై లైంగిక దాడికి పాల్పడి, బెదిరింపులకు దిగుతున్నాడని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారనే సంగతి తెలిసిందే. దీనిపై దర్యాప్తు కొనసాగుతుండగా, ట్రోలింగ్? వ్యవహారంపై మరో ఫిర్యాదు రావడం గమనార్హం.

కబురు KABURU TELUGU DAILY
శుక్రవారం అక్టోబర్ 04 2024

## బాన్సువాడలో సభ్యత్వ నమోదు చేపట్టిన మాజీ ఎంపీ బీబీ పాటిల్





**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 3**
బాన్సువాడ పట్టణంలో బిజెపి పార్టీ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అరుణాతార బిజెపి సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపారస్తులు, చిరు వ్యాపారులను కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించి బిజెపి పార్టీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకంలో భాగంగా గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పార్టీ సత్తా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గూడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్,నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ, చిదురా సాయిలు,కోణాల గంగారెడ్డి, సాయికిరణ్, అందె చిరంజీవి, సాయి రెడ్డి, పోల్కం గోపాల్, ప్రకాష్,సున్నం సాయిలు, రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన బిజెపి నాయకులు రాంచందర్...



**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 04..**
ఎడపల్లి మండల కేంద్రంలోని పులి చెరువు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి ఎడపల్లి మండల బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గంగపుత్రులకు 20,001రూపాయలను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, గంగ పుత్రులు సందీప్, లక్ష్మణ్, శ్రీనివాస్, హనుమంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...





**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 04..**
అకాల వర్షంతో నష్టపోయిన పంటకు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు. బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఊట్ పల్లి, బెల్లాల్, రాజీవ్ నగర్ తండా, సంగం, చుట్టు పక్కల గ్రామాలలో గురువారం కురిసిన భారీ వర్షం, గాలికి చేతికొచ్చిన వరి పంట నీట మునిగిపోయి విపరీతమైన నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి, పంటకు మందులు పోసి పూర్తిగా పెట్టుబడి పెట్టి పదిహేను, ఇరవై రోజులలో కోతకొచ్చే సమయంలో ఇలా భారీ గాలి,వానతో పంట పూర్తిగా నీట మునిగి పోవడంతో రైతులు నోటి కాడికి వచ్చిన ముద్దను లాక్కున్నట్టు అయిందని రైతులు తీవ్రంగా బాధ పడుతున్నారు. దయచేసి ఇట్టి విషయాన్ని గమనించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి, రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఏదో కంటి తుడుపు చర్యగా సర్వే చేసి వదిలేయకుండా నిజంగా నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు.

# వ్యవస్థ లేక అవస్థలు పడుతున్న బాన్సువాడ బిజెపి శ్రేణులు..

- నడిపించే నాయకున్ని కోసం ఎదురుచూస్తున్న కాషాయ శ్రేణులు....
- అధికార పార్టీ వైఫల్యాలను ఎండ కట్టడంలో బిజెపి విఫలం...

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**
బాన్సువాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీ వ్యవస్థ లేక అవస్థలు పడుతూ శ్రేణులు రోజురోజుకు బలహీనపడుతున్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బిజెపి పార్టీ వైఫల్యం చెందిందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని పనిచేసిన ప్రజల మన్ననలు పొందకపోవడంతో అభ్యర్థి ఓటమి చెందారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీబీ పాటిల్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలకు ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసినప్పటికీ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన నియోజకవర్గంలో పార్టీకి శాసనసభ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి ఆదిక్యత లభించడంతో నాయకులు కార్యకర్తలు సంతోష పడ్డప్పటికీ అది కేవలం మున్నాల ముచ్చటగానే మిగిలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో బిజెపి పార్టీ పరిస్థితి మరింత దయానియంగా తయారైంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు చేసిన బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ ఎన్నికలు కాగానే నోరు మెదపకపోవడం పట్ల కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవినీతి, అక్రమ ఇసుక, మొరం దందాలపై విమర్శలు చేసి అవినీతిని బయటకు వెలికి తీయడంలో విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. కార్యకర్తలకు భరోసా కల్పించి ధైర్యాన్ని ఇచ్చే నాయకుడు కావాలంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరుగ్యారెంటీ హామీలను నెరవేర్చడంలో విఫలమైనప్పటికీ ప్రతిపక్ష పార్టీగా ఏనాడు నియోజకవర్గంలో ప్రజల పక్షాన బిజెపి పార్టీ పోరాటం చేయలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలప్పుడే రాష్ట్ర నాయకులు బాన్సువాడ నియోజకవర్గంలో హడావుడి చేసి తర్వాత కనిపించకపోవడంతో స్థానిక నాయకులె అన్ని పార్టీ కార్యక్రమాలను చేయవలసి వస్తుందని నాయకులు లోలోపల మదన పడుతున్నారు. పార్టీని నడిపించే నాయకుడు లేకపోవడం వ్యవస్థ లేకపోవడంతో స్థానిక నాయకులే కార్యక్రమాలకు తమ జేబుల నుండి డబ్బులు ఖర్చు చేసుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ పూర్తిస్థాయిలో నియోజకవర్గ బాధ్యతలు తీసుకొని కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యల పట్ల పోరాటం చేయాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే జాడ ఏది.....**

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి చివరి నిమిషంలో టికెట్ రాకపోయినా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గె ఇటీవల నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఆయన జాడ లేదని కార్యకర్తలు ఆరా తీస్తున్నారు.. ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో ంగ్రామ గ్రామాన తన అనుచరులతో కలిసి ఉపాధి హామీ కూలీలను, బీడీ కార్మికులను, రైతులను కలిసి వారీ కష్టాలను తెలుసుకొని తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసినప్పటికీ పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించకపోవడంతో ఆయన అసంతృప్తికి గురై నియోజకవర్గానికి రావడానికి వెనకంజ వేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**లోలోపల మదన పడుతున్న పార్టీ మండలాల అధ్యక్షులు...**

పార్టీని నడిపించే సరైన నాయకుడు లేకపోవడంతో పార్టీ మండలాల అధ్యక్షులు లోలోపల మదన పడుతున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీ కార్యక్రమాలను కేవలం గంటల ముందే సమాచారం ఇవ్వడం వల్ల కార్యకర్తలను ఎలా నడిపిస్తామని, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఆందోళన ధర్నాలు నిర్వహిస్తే తమపై ప్రభుత్వం కేసులు నమోదు చేస్తే తమకు భరోసా కల్పించే నాయకుడే కరువయ్యారని బాహాటంగా ఆరోపిస్తున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పార్టీ నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గంలో భరోసా కల్పించే నాధుడే కరువయ్యారు. ఉన్న కొద్ది మంది కార్యకర్తల్లో కూడా సమన్వయం లేకపోవడం, గ్రూపులుగా విడిపోయి రాజకీయాలు చేయడం వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం బాన్సువాడ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గ నాయకులుగా స్థానికులను నియమిస్తే పార్టీ బలోపేతం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భారీ ర్యాలీతో నిజామాబాద్ తరలి వెళ్లిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు






- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**
బాన్సువాడ పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నుండి శుక్రవారం పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాహనాల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడు కు ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు బారి సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి,మైలారం భాస్కర్ రెడ్డి, ప్రతాప్ సింగ్,పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, ఉద్దేరా హన్మాండ్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, వెంకటరెడ్డి, రఫిక్, బండి సాయిలు యాదవ్, రూప్ సింగ్, గాదం సత్యనారాయణ, అంబర్ సింగ్,యునుస్, సంజీవులు, భాను ప్రసాద్ గౌడ్, నవీన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు

## బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన సరస్వతి అమ్మవారు





- ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగె శంభు రెడ్డి దంపతులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**
బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పరిగి శంభూ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు సంతోష్ శర్మ,విజయ్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు, చండీ హెూమం, సామూహిక కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్రనామ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడంతో పాటు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు. భక్తులకు ప్రతిరోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి మందిర ధర్మకర్తల ప్రమాణ స్వీకారం...



**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 04..**
బోధన్ పట్టణంలోని మారుతి మందిరం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఆలయంలో కార్యనిర్వహణ అధికారి రవీందర్ గుప్తా ధర్మకర్తల సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

## - న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్..




**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,అక్టోబర్ 04 :** హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై మదన్నపేట్ పోలీసుల దాడిని నిరసిస్తూ,నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు ఆందోళన కొనసాగింది.బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నాయకత్వంలో న్యాయవాదులు జిల్లాకోర్టు చౌరస్తాకు చేరుకుని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు పోలీసుల చట్టవ్యతిరేకమైన చర్యలను ఏకరువుపెట్టారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఫ్రెండ్లి పోలీసింగ్ పోయి,న్యాయవాదుల ప్రాణాలకు ఎసరుపెట్టే పోలీసింగ్ తయారు అయిందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లలో న్యాయవాదుల కోర్టుల విధుల బహిష్కరణ కొనసాగిందని వెల్లడించారు.శాంతిభద్రతలు,శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కొందరు పోలీసుల మూలంగా అపఖ్యాతి మూటగట్టుకోవాల్సి రావడం దురదృష్టకరమని తెలిపారు.పోలీసు శాఖలో రాక్షస మనస్తత్వం ఉన్న,పౌరుల హక్కులను గుర్తించని వారిని పోలీసు ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించాలని జగన్ డిమాండ్ చేశారు.పోలీసు ఉన్నతాధికారులు మాదన్నపేట్ నేరమయ ఘటనకు భాద్యులైన పోలీసులపై డిజిపికి ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇంతవరకు స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రవేశించడం తీవ్రంగా పర్యటిస్తున్నట్లు తక్షణమే బాధ్యులైన వారిని ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్న దృశ్య న్యాయవాద వృత్తి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొన్పాల్ సురేష్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్,కోశాధికారి దీపక్ న్యాయవాదులు అపూర్వ,మానిక్ రాజు,ఆశా నారాయణ,అన్వేష్,సృజన్,విజయ్ సామ్రాట్ మధుసూదన్ గౌడ్ విశ్వాక్ సేన్ మధు చుక్కబొట్లరాజు ప్రకాష్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు...



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మొదటిసారి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం నుండి రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వందల సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. వాహనాల ర్యాలీకి కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు మోహన్ నాయక్ ఎజాస్, రేంజర్ల సాయిలు, కౌన్సిలర్లు నార్ల నందకిషోర్ గుప్తా, వెంకటేష్,కిరణ్ , రాజేశ్వర్ గౌడ్, దాసరి శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

# బూత్ స్థాయిలో సభ్యత్వ నమోదు వేగం పెంచాలి...మాజీ ఎంపి బీబీ పాటిల్





## - సభ్యత్వ నమోదులో అలసత్వం చెయ్యొద్దు.... జిల్లా అధ్యక్షురాలు అరుణతార

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**

గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదును క్షేత్రస్థాయిలో వేగం పెంచాలని మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని పి ఆర్ గార్డెన్ లో సభ్యత్వ నమోదు పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే బిజెపి పార్టీ ఎక్కువ సభ్యత్వాలు కలిగి ఉన్నదని, నాయకులు, కార్యకర్తలు, మోర్చా సభ్యులు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. నియోజకవర్గానికి లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు.

### నిర్ణీత గడువు లోపల లక్ష్యాన్ని పూర్తి చేయాలి.... జిల్లా అధ్యక్షురాలు అరుణతార

పార్టీ కార్యకర్తలు నాయకులు తమకు ఇచ్చిన సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని జిల్లా అధ్యక్షురాలు అరుణతార అన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర నాయకత్వం ఇప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, బాన్సువాడ నియోజకవర్గ సభ్యత్వ నమోదులో నిర్లక్ష్యం వహించకుండా మండల అధ్యక్షులు, కన్వీనర్ల సహకారంతో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు..

### కార్యకర్తలు పోటీతత్వంతో సభ్యత్వ నమోదు చేయాలి.... రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ

నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పోటీ తత్వంతో పనిచేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. సభ్యత్వ నమోదులో అలసత్వం ప్రదర్శించకుండా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు అరుణతారా, మాజీ ఎమ్మెల్యే గంగారం, మోక్కా సురేష్, జిల్లా సభ్యత్వ కన్వీనర్ మోటూరి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు తూప్తి ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు పైడి లక్ష్మినారాయణ,నాయకులు చిదూర సాయిలు, కోణాల గంగారెడ్డి, రుద్రూర్, పోతంగల్, నసురుల్లాబాద్, చందూరు, మొస్ర , పోతంగల్, బీర్కూర్ మండల అధ్యక్షులు హరికృష్ణ,ప్రకాష్ పటేల్, సాయికిరణ్,సున్నం సాయిలు,విఠల్,అనిల్,, ఓబీసీ నాయకులు మాక్కన్న, నాగం సాయులు,మోహన్ రెడ్డి,సాయిరెడ్డి, శివ శంకర్, కొండని గంగారం, హన్మాండ్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కు తరలిన కాంగ్రెస్ నాయకులు...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 04..**



బోధన్ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తొలిసారిగా రానున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు గాను పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బోధన్ మండలంలోని పెగడపల్లి, అమ్దాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి బస్సులలో తరలి వెళ్లారు.

# బీజేపీ నాయకుల వర్క్ షాప్...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్04..**



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి బోధన్ నియోజకవర్గంలో బీజేపీ నాయకులు వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన వర్క్ షాప్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతవ్ కర్ లక్ష్మీనారాయణ (జిల్లా పట్టబద్రుల ఎమ్మెల్సీ కన్వీనర్) ఎన్రోల్మెంట్ ఎలా చేయాలో వివరించారు. అనంతరం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కొండ ఆశన్న ఉపాధ్యాయుల ఎన్రోల్మెంట్ ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ కన్వీనర్ మారోజు సుధాకర్ చారి, బోధన్ పట్టణ కన్వీనర్ మిర్జాపురం అరవింద్, రూరల్ కన్వీనర్ సిర్ప సుదర్శన్, సాలూర మండల కన్వీనర్ ప్రకాష్, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ బోధన్ పట్టణ కన్వీనర్ పబ్బ మురళి, మండల కన్వీనర్ సుధాకర్, రెంజల్ మండల కన్వీనర్ రాజేందర్ సింగ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు దుస్తులు అందజేసిన డాక్టర్ హకీమ్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 4**

పొతంగల్ మండలంలో ని గ్రామపంచాయతీ కార్మికులకు శుక్రవారం దసరా పండుగను పురస్కరించుకొని మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అఖిల్ హకీమ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడి వారికి అందాల్సిన వేతనాలు సకాలంలో అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేరు, రాములు,సజ్జత్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న మహాలక్ష్మి ట్రస్ట్ కమిటీ ఎన్నికలు...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్04..**





బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి ట్రస్టు పట్టణాభివృద్ధి కమిటీ ఎన్నికలు ఈ నెల 9న నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిటీ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో గ్రామ కుల పెద్దలతో కలిసి ఎన్నికల కమిటీ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ ప్రతినిధి లోల శంకర్ మాట్లాడుతూ ఈ నెల 5న నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. 66మంది సభ్యులు గల కమిటీ లో అధ్యక్ష, ఉపాధ్యక్షుల, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు , కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా, నామినేషన్ లు దాఖలు చేసిన వారికి గుర్తుల జారీని 8న కేటాయించడం జరుగుతుందన్నారు. కమిటీ ఎన్నిక ఏకగ్రీవం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఏకగ్రీవం కానీ పక్షంలో ఎన్నికను 9న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోశెట్టి, ఎంబెల్లి శంకర్, అజయ్, బి.సాయిలు ఉన్నారు.

# దసరా కానుకగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు

- ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 నుండి 4000 ఇందిరమ్మ ఇండ్లు..
- యావత్ దేశానికి ఆదర్శంగా నిలువనున్న నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి..
- మంత్రులు కోమటిరెడ్డి,కొండా సురేఖతో కలిసి జిల్లా ప్రగతిపై సమీక్ష..
- ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా పరిరక్షించాలని అధికారులకు ఆదేశం..
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేలు..
- జిల్లా యంత్రాంగం పనితీరు ప్రశంసనీయం అని మంత్రి అభినందన..




















**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 04 :**
నిజామాబాద్ జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు తీరుపై రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అటవీ,దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ శుక్రవారం సమీక్ష జరిపారు.ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న మంత్రులకు హెలీప్యాడ్ వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల ప్రగతి, ఎల్.ఆర్.ఎస్, విద్య, వైద్యారోగ్య శాఖల పనితీరు, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే తదితర అంశాల అమలు తీరు గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్కో అంశం వారీగా వివరాలను అడిగి తెలుసుకుంటూ,అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ధరణి దరఖాస్తులను పరిష్కరించే విషయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపడం ప్రశంసనీయమని ప్రభుత్వం పక్షాన అభినందనలు తెలియజేశారు.అయితే,ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి కూడా ఇదే తరహాలో చొరవ చూపుతూ,వాటిని తక్షణమేపరిష్కరించాలని సూచించారు.ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను విజయదశమి కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను జిల్లా ఇంచార్జి మంత్రి పర్యవేక్షణలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు.లబ్ధిదారుల ఎంపికకు త్వరలోనే ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనుందని అన్నారు.నీటి వసతి, విద్యుత్ సౌకర్యం,శానిటేషన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని,ఈ పనుల కోసం అవసరమైన నిధులను కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్న అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా రెండుమూడు నెలల్లో పూర్తి చేయాలని గడువు విధించారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే నిరుపేదల రాజ్యం అని స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి,అర్హులైన వారికి తొలి విడతగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రభుత్వం త్వరలోనే 3500 నుండి 4000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనుందని ప్రకటించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రైతులు అభద్రతా భావానికి గురి కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి ఆక్షేపించారు.ధరణి ఇబ్బందులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సంప్రదించి,మేధావులు,నిపుణుల అభిప్రాయాలు,సూచనలను పరిగణలోకి తీసుకుని సమగ్రంగా నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.ఈ నెలాఖరులోపు అమలులోకి రానున్న నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం యావత్ దేశానికే ఆదర్శంగా నిలువబోతోందని అన్నారు.రెవెన్యూ చట్టాలలో మార్పులు చేయాలనుకునే ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్ర కొత్త ఆర్.ఓ.ఆర్ యాక్టు ఖురాన్, భగవద్గీత,బైబిల్ గా ఉపకరిస్తుందని వ్యాఖ్యానించారు.విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నందున, వీటి పనితీరును మెరుగుపరుచుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని హితవు పలికారు.విద్య, వైద్య శాఖల్లో సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తరపున తక్షణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో వైద్యుల ఖాళీలను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని,ఆలోపు కాంట్రాక్టు పద్ధతిన డాక్టర్లను నియమించుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.637 కోట్ల నిధులను ఖర్చు చేసిందని వివరించారు. కాగా,ఎక్కడ కూడా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.కబ్జాలకు పాల్పడిన వారు ఏ స్థాయిలో ఉన్నా సరే,వారి నుండి సర్కారు భూములను స్వాధీనం చేసుకుని వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని అన్నారు.రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి,ప్రతి వ్యక్తికి ప్రత్యేక గుర్తింపు కార్డు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం పైలెట్ సర్వే నిర్వహిస్తోందని తెలిపారు.వచ్చే జనవరి నెల నుండి రేషన్ షాపుల ద్వారా అందించనున్న సన్న బియ్యం పంపిణీతో పాటు,ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత విద్యుత్,రూ.500 లకు వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి అన్ని పథకాలకు భవిష్యత్తులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రామాణికంగా నిలుస్తుందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పరిష్కరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అందరికి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రూపొందించబడిన డిజిటల్ కార్డులను అందించడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.నిరుపేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి,సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తమ ప్రభుత్వానికి ప్రతిపక్షాలు విలువైన సూచనలు అందిస్తూ పాలనలో భాగస్వాలుము కావాలని పిలుపునిచ్చారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్,ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్,అదనపు కలెక్టర్లు అంకిత్,ఎస్.కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**కబురు న్యూస్ మహమ్మద్ నగర్ అక్టోబర్ 4**



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గ భవాని మండపం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నిజం సాగర్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లయ్య గారి ఆకాష్, మనోజ్, శ్రీనివాస్, నాగభూషణం నారాయణ లోక్య నాయక్,సాయాగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణంగా నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందించిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ఆనంద్ కృష్ణారెడ్డి

- నిరుపేద మహిళ ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్న కె జె ఆర్ ఫౌండేషన్ అధినేత
- వైద్య సహాయం కోసం తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**కబురు న్యూస్ దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో పోచమ్మ బస్తికి చెందిన పూజా దేవి వయసు 24 సంవత్సరాలు తన భర్త వదిలేయడంతో తన తల్లి ఆమె జివిస్తున్నారు గత నెల రోజులుగా ఆరోగ్యం బాగాలేక వాళ్లకు ఎవరూ లేకపోవడంతో కాలనీవాసులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దృష్టి కి తీసుకువచ్చరు పూజాదేవికి బాగాలేదు సార్ నెల రోజులుగా వాళ్లకి ఎవరూ లేరు మీరు ఏదైనా సహాయం చేయమని కోరగా అది విన్న తర్వాత ఆనంద్ కృష్ణారెడ్డి లోకల్ డాక్టర్ని అడగడం జరిగింది అమెకు లివర్ ప్రాబ్లం ఉన్నట్టుంది అని చెప్పడంతో 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది కాలనీవాసులు నిజంగా మీరు మాకు దేవుడు సార్ మీరు మా కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటున్నారు మీ మేలు ఎప్పుడు మర్చిపోలేము అని కాలనీవాసులు అన్నారు ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే వాడే నాయకుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను నా వంతుగా ఏదో ఒక సాయం చేస్తూనే ఉంటాను ఏ కులం అయిన సరే ఏ మతాం వారూ అయినా సారే నేనూ ఆదుకుంటాను అని అనంద్ క్రిష్ణ రెడ్డీ అన్నరు.

## చెరువులో ఈతకు వెళ్లిన చిన్నారులు మృతి



కబురు న్యూస్ దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.

మేడ్చల్ జిల్లాలో కాసేపటిలోనే విషాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. శామీర్పేట్ పరిధి మూడుచింతలపల్లి మండలం కొల్తూరు చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. దసరా సెలవుల నేపథ్యంలో హర్ష, మణికంఠ, మనోజ్ ఇంటి దగ్గర నుంచి ఆడుకుంటూ చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఈత కొడదామని దిగి ఊపిరాడక చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది

## శంకరపట్నం లో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు...

-రైస్ మిల్ లో ధాన్యం మాయం..
-యజమాని అవినీతి బట్టబయలు చేసిన అధికారులు...
-కేసు నమోదు....
-సివిల్ సప్లై ఏఎస్ఓ బుచ్చిబాబు...

కబురు న్యూస్ :శంకరపట్నం అక్టోబర్ 4



పౌరసరఫరాల శాఖ అధికారులు ఒక సమాచారం కోసం రైస్ మిల్లును తనిఖీ చేస్తే ఆ సమాచారం అందక. అసలు నిజం బయటపడిందని పౌరసరఫరల శాఖ ఏఎస్ఓ బుచ్చి బాబ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ బుచ్చిబాబు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని అంబాలపూరి శివారులో గల శ్రీరామ రైస్ మిల్లు ల అక్రమంగా పౌరసరఫరాలకు చెందిన పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ చేశారని, సమాచారం అందడంతో సివిల్ సప్లై అధికారుల బృందం తనిఖీలు నిర్వహించగా అసలు మిల్లు యజమాని బాగోతం బయటపడిందని పేర్కొన్నారు శ్రీరామ మిల్లు యజమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 2023/2024 సంవత్సరములు కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లు కెపాసిటీకి అనుగుణంగా 90 వేల క్వింటాలకు పైన దిగుమతి చేయగా, మిగతా దాన్యము నిలువలను తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించగా 4 వేల క్వింటాలకు పైన ప్రభుత్వానికి సివిల్ సప్లై కి దిగుమతి చేయాల్సి ఉండగా మిల్లు యజమాని ఆధీనంలో ధాన్యము, బియ్యము మిల్లులో నిలువ లేకపోవడంతో అంబాల్ పూర్ గ్రామంలోని శ్రీరామ రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఓ బుచ్చిబాబు తెలిపారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఖాజా మైనుద్దీన్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శంకరపట్నం లో కేంద్ర బృందం ఆకస్మిక తనిఖీలు...

-ఈజీఎస్ పనుల క్షేత్రస్థాయి పరిశీలన, తనిఖీలు..

కబురు న్యూస్ శంకరపట్నం అక్టోబర్ 4



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కేంద్ర బృందం సభ్యులు మండలంలో ఆకస్మిక తనిఖీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి, చింతగుట్ట గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నిర్వహించిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు నిరుపేదలకు క్షేత్రస్థాయిలో చేరుతున్నాయా లేదా అని లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో ఎరడపల్లి, చింతగుట్ట, అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. తమ క్షేత్రస్థాయి పరిశీలన తనిఖీల్లో వెల్లడైన ప్రతి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు తయారుచేసి అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎల్ ఎం బృందం సభ్యులు ఎన్ రాజేష్ ,అఖిల్ ,మోహన్ డి ఆర్ డి ఓ శ్రీధర్, డిప్యూటీ సీఈవో టి పవన్ ,ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీ ఓ కాసగోని ప్రభాకర్, ఎస్ బి ఎం రమేష్, వేణు, ఈజీఎస్ ఏపిఓ కే శారద, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి





- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..
- అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వీడీసీలపై కఠిన చర్యలు..
- జిల్లా కలెక్టర్,సీ.పీల పనితీరు భేష్..చైర్మన్ కితాబు..





కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 04 :

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలని, అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకుని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలలో గడిచిన మూడు,నాలుగు దశాబ్దాల కాలంగా గ్రామాభివృద్ధి కమిటీలు ఆధిపత్యం కొనసాగిస్తున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వీడీసీలు కృషి చేయాలని, ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు.ఎస్సీ,ఎస్టీలు,ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని,ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు,సిబ్బంది పని చేయాలని హితవు పలికారు.ఎస్సీ,ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు.ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.కాగా, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. అట్రాసిటీ కేసులకు సంబంధించి 41 సీఆర్పీసీ కింద పోలీస్ స్టేషన్లకు పిలిపించుకుని స్టేషన్ బెయిల్ ఇస్తుండడం వల్ల అట్రాసిటీ చట్టం నీరుగారిపోయే ప్రమాదం నెలకొందని చైర్మన్ అభిప్రాయపడ్డారు.ఈ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రితో చేర్చామని,ఈ నెలాఖరులో ఢిల్లీకి వెళ్లి కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని,న్యాయశాఖ మంత్రిని కలిసి విన్నవించనున్నామని వెల్లడించారు.ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ,రేణిగుంట ప్రవీణ్,నీలాదేవి,జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,డీఎస్సీడీఓ బి.నిర్మల,వివిధ శాఖల అధికారులు,కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ గౌతం

కబురు న్యూస్ దిన పత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.



నూతనంగా నిర్మిస్తున్న మూడుచింతలపల్లి తహాసీల్దారు కార్యాలయంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్ట్రాంగ్ రూమ్ లను ఆధునీకురణ పద్దతులతో నూతన భవనాన్ని నిర్మించి, నిర్మాణం ఒక ఉదాహరణగా ఉండేలా చూడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తహాసీల్దారు వెంకట నర్సింహారెడ్డికి సూచించారు. శుక్రవారం మూడుచింతలపల్లిలో నిర్మిస్తున్న తహాసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అద్దెభవనంలో ఉంటున్న తహాసీల్లారు కార్యాలయానికి సొంత భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, కార్యాలయ నిర్మాణంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్టాంగ్ర్ రూమ్ లను ఆధునీకురణ పద్దతులతో నిర్మించాలని అన్నారు. కంప్యూటర్ రూములు, సిబ్బందికి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఇంకా ఎన్నిరోజులలో నిర్మాణం పూర్తవుతుందని, ఇప్పటి వరకు ఎంత ఖర్చు ఐందని, ఇంకా ఎంత ఖర్చు అవుతుందని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రుని కలిసిన మండల నాయకులు...

- సానుకూలంగా స్పందించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి....
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమురయ్య....

కబురు న్యూస్ శంకరపట్నం అక్టోబర్ 4



కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను శంకరపట్నం మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడారు. దసరా పండగను పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉతవాల్లో భాగంగా అమ్మవారి మాలదరణ చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండల నాయకులం కలిసి, సమస్యలను వివరించి, అమ్మవారి ఆశీస్సులు జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ,దేశ ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి పార్టీ అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ విషయంలో ముందుండాలి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కబురు న్యూస్ ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 4

దేశవ్యాప్తంగా బిజెపి ఆన్లైన్ సభ్యత్వం జరుగుతున్న సందర్భంలో కరీంనగర్ పార్లమెంటులో సభ్యత్వం విషయంలో మన ముందుండాలని ప్రతి మండలం వారిగా సమీక్ష సమావేశం నిర్వహిస్తూ కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ సభ్యత్వం పై సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జమ్మికుంట మండల సభ్యత్వం కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్రావు,నాయకులు వీరగోని రాజన్న, రావుల సంపత్, స్వరూపారాణి, సమ్మయ్య, సత్తన్న, పుల్లూరు ఈశ్వర్, సంజీవరావు, రాచపల్లి సందీప్, సమిండ్ల విజేందర్, యాదవ్ అనిల్, మల్లేశం,గాజుల తిరుపతి, గెలవైన ఐలయ్య, సమ్మయ్య మరియు అనేక మంది గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానులుగా నమోదు చేయాలి

- మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పొట్రు అధికారులనుఆదేశించారు

కబురు న్యూస్ దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.



శుక్రవారం మూడు చింతల పల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో నమోదైన వివరాల నివేదికలను జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా తో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వేలో కుటుంబాల వివరాలను తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సర్వేలో కుటుంబాల వివరాలను పారదృకంగా సేకరించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానులుగా నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని కొన్ని సమస్యలను తీర్చాలని కలెక్టరుకు అర్జీలను అందజేసారు. కలెక్టరు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

**– కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి నీ కాపాడుకోవాలి:**
**ఏఐసిసిటియు జయశంకర్ జిల్లా భూపాలపల్లి కన్వీనర్ చంద్రగిరి శంకర్:**



కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04:

సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ ,కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి నీ కాపాడుకోవాలనీ, ఏఐసిసిటియు జయశంకర్ జిల్లా భూపాలపల్లి కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మరింత రెట్టింపు ఉత్సాహంతో ఈ సింగరేణి కార్మిక వర్గం కోసం రాజీలేని పోరాటాలను నడుపుతామని ,దాదాపు ఆరు సంవత్సరాల తరువాత సింగరేణి లో గుర్తింపు సంఘం 7వ దఫా ఎన్నికలు ఏఐటీయూసీ 5 డివిజన్ లు గుర్తింపు సంఘాలు గా ఏర్పడినవి ఏరియా ప్రతినిత్య సంఘముగా ఐ ఎన్ టి యు సి 6 డివిజన్ లు గెలిచినదనీ అన్నారు.సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు....ప్రతికూల పరిస్థితి లో పని చేస్తు లోకానికి వెలుగులు నింపే చీకటి సూర్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ,కార్మికుల వివిధ అలవెన్సు లు ఆదాయ పన్ను యాజమాన్యం తో చర్చించాలనీ,కార్మికులకు సీనియారిటీ ప్రకారం క్వారటర్స్ కేటాయించాలనీ,250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలనీ ,డబల్ బెడురూమ్ కట్టి ఇవ్వాలనీ,
గని వద్ద కార్మికునికి సంబందించిన పనిముట్లు సామానులు కలిపించాలనీ, సింగరేణి లో ఉపరితల గనులు ఏర్పాటు చేయాలనీ ,గతం లో 56 బొగ్గు గనులు ఉంటే 23 కు చేరుకున్నవి. రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ భవిష్యత్ లో భూగర్భ గనులు ఏర్పాటు చేయాలనీ సింగరేణి కార్మికులకు వైద్యం అందించేందుకు డిస్పెన్సారీ లు ఏరియా అస్పత్రులు ఉన్నాయి కానీ అత్యాధునిక వైద్య సిబ్బంది మరియు పరికరాలు లేవనీ ,ప్రైవేట్ అస్పత్రులకు సిఫారుసు చేసి అత్యధిక బిల్లులు వసూలు చేస్తున్నారనీ ,దీనిని అరికట్టాలనీ,బదిలీలు ప్రమోషన్లు, ఇలా ఎన్నో సమస్యలు కార్మికులకు ఉన్నాయనీ,గత ప్రభుత్వాలు మరియు గత గుర్తింపు సంఘ నాయకులు వారసత్వ ఉద్యోగాలు పోగొట్టి మెడికల్ బోర్డు అని పెట్టి 60 సంవత్సరాల సర్వీస్ ను 61 సంవత్సరాలకు పెంచి కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నారనీ,వారసత్వ ఉద్యోగాలు కొనసాగాలని ఎన్నిక కా బడిన గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘం యాజమాన్యం పై మరియు ప్రభుత్వాల పై వత్తిడి తెచ్చి కార్మికుల సమస్యలు పర్శికరించే దిశగా ఉండాలి. తద్వారా సింగరేణి కార్మికుల సంక్షేమనికి మరియు సంస్థ ఉత్పత్తికి కృషి చేయాలి.అన్ని ఏరియాలో ఉన్న పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని ఇవ్వడం లేదనీ,వాటిని వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలనీ,గుర్తింపు సంఘం ఎన్నికల ఆరు నెలలు కావస్తుంది దానికి ఆర్ ఎల్ సి నుండి ఇంతవరకు ఎలాంటి అనుమతులు రాలేవు.. అన్ని ఏరియాలలో అన్ని యూనియన్లు యాజమాన్యంతో కలుపుకపోవాలని.. అసెంబ్లీ లో ,లోక్ సభ ఎన్నికలలో గెలుపు కొరకు కార్మికుల ఓట్లు వాడుకోవడానికి ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని వాగ్దానం ఇచ్చారు... వెంటనే అసెంబ్లీలో, పార్లమెంట్లో తీర్మానం చేయాలనీ,రిటైర్మెంట్ అయినా ప్రతి సింగరేణి కార్మికునికి కనీస పెన్షన్ 15000/- అందించాలనీ, రెండు సంవత్సరాల కాలం పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలి.. గెలిచాక గుర్తింపు పత్రం కాళ్లపరిమితిపై తప్పుదారి పట్టిస్తున్న ఏఐటీయూసీ విధానాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు .ఎన్నికలకు ముందు డిప్యూటీ లేబర్ కమిషనర్ తో జరిగిన సమావేశంలో గుర్తింపు కాలపరిమితి పై అన్ని కార్మిక సంఘాల అభిప్రాయాన్ని కోరగా 15 సంఘాలలో ఐదు సంఘాలు మాత్రమే నాలుగు సంవత్సరాలు కావాలని కోరగా మిగతా 11 సంఘాలు రెండు సంవత్సరాలు కావాలని కోరాయని అట్టి నిర్ణయాన్ని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఢిల్లీలోని చీఫ్ లేబర్ కమిషనర్ కు పంపగా సెంట్రల్ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ డిప్యూటీ సి ఎల్ సి కి లెటర్ రాశారని తెలిపారు. గెలిచిన నుండి రెండు సంవత్సరాల వరకు గుర్తింపు సంఘం గా ఉండాలి కానీ ఇప్పటివరకు లెటర్ అందజేయకపోయేసరికి మిగిలిన కార్మిక సంఘాలు నష్టపోవడం జరుగుతుందనీ వారు అన్నారు.కార్మికులకు ఇన్కంటాక్స్ రద్దు చేయాలి: కార్మికుల కోసం కార్మికుల కర్షకుల కోసం యాజమాన్యం ఏనాడు పట్టించుకోలేదనీ, ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా ఏ రోజు కార్మికుల కోసం సింగరేణి కార్మికుల కోసం పార్లమెంట్లో గాని ఏనాడు చర్చించలేదనీ , సింగరేణి కార్మికులకు ఓట్లు అవసరం ఓట్లు అయిపోయినాక సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ ప్రతి నెల టాక్స్ పడుతుందనీ ,అన్ని సంఘాలు ఎందుకోసం పట్టించుకోవడం లేదనీ,ఎందుకని కార్మికులకు పైసలు వస్తే వాటి మీద పేపర్ స్టేట్మెంట్ కొన్ని సంఘాలు ఇవ్వడం జరుగుతుంది . ఈ టాక్సీ ఒక్కరోజు సమస్య కాదు కదా అని,అందరి కార్మికులకు సంబంధించిన విషయం కదా అని,కార్మికుల టాక్స్ కోసం అయితే పోరాటాలు చేయాలని ఏఐసిసిటియు భూపాలపల్లి జయశంకర్ జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు.

# బాన్సువాడలో సభ్యత్వ నమోదు చేపట్టిన మాజీ ఎంపీ బీబీ పాటిల్





కబురు న్యూస్, బాన్సువాడ అక్టోబర్ 3

బాన్సువాడ పట్టణంలో బిజెపి పార్టీ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అరుణాతార బిజెపి సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపారస్తులు, చిరు వ్యాపారులను కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించి బిజెపి పార్టీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకంలో భాగంగా గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పార్టీ సత్తా తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గూడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్,నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ, చిదురా సాయిలు,కోణాల గంగారెడ్డి, సాయికిరణ్, అందే చిరంజీవి, సాయి రెడ్డి, పోల్కం గోపాల్, ప్రకాష్,సున్నం సాయిలు, రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన బిజెపి నాయకులు రాంచందర్...



కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 04..

ఎడపల్లి మండల కేంద్రంలోని పులి చెరువు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి ఎడపల్లి మండల బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గంగపుత్రులకు 20,001రూపాయలను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, గంగ పుత్రులు సందీప్, లక్ష్మణ్, శ్రీనివాస్, హనుమంతు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఇన్చార్జి సంజయ్ గణాటి గారు మరియు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ గారు





కబురు న్యూస్, రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 4.

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జి సంజయ్ గణాటి గారు రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి గారు, స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి గారు కార్పొరేటర్ భీమ్ రాజుగారు. ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్ గారు. ఓబిసి మోర్చా కోశాధికారి. రమేష్. ఓబీసీ నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్ గారు.సోషల్ మీడియా ఇంచార్జ్ సత్యం నార్సింగ్ ఓబీసీ మోర్చ ఇన్చార్జి బిక్షపతి యాదవ్ గారు.182 బూత్ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్ గారు.177 బూత్ అధ్యక్షుడు కోట్ల గోపాల్ గారు. సత్తయ్య.భాస్కర్ చారి అరవింద్ అనిల్. మాధవాచారి దేవానంద్ . గణేష్ .బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...





కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 04..

అకాల వర్షంతో నష్టపోయిన పంటకు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు. బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఊట్ పల్లి, బెల్లాల్, రాజీవ్ నగర్ తండా, సంగం, చుట్టు పక్కల గ్రామాలలో గురువారం కురిసిన భారీ వర్షం, గాలికి చేతికొచ్చిన వరి పంట నీట మునిగిపోయి విపరీతమైన నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి, పంటకు మందులు పోసి పూర్తిగా పెట్టుబడి పెట్టి పదిహేను, ఇరవై రోజులలో కోతకొచ్చే సమయంలో ఇలా భారీ గాలి,వానతో పంట పూర్తిగా నీట మునిగి పోవడంతో రైతులు నోటి కాడికి వచ్చిన ముద్దను లాక్కున్నట్టు అయిందని రైతులు తీవ్రంగా బాధ పడుతున్నారు. దయచేసి ఇట్టి విషయాన్ని గమనించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి, రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఏదో కంటి తుడుపు చర్యగా సర్వే చేసి వదిలేయకుండా నిజంగా నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు.

# సేవా వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి జిల్లా

**– వృద్ధుల పట్ల అలసత్వం వహిస్తే సీనియర్ సిటిజన్ చట్టం ద్వారా చట్టరీత్యా శిక్ష అర్హులు అయితారు అన్న న్యాయమూర్తి జి. రమేష్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సంగారెడ్డి జిల్లా**
**– వృద్ధాశ్రమాన్ని సందర్శించి పరిశీలన చేసి వారి బాగోగులు తెలుసుకున్న న్యాయమూర్తి**







కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవానీ చంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రమేష్ ఈరోజు గుమ్మడిదల మండలం,అన్నారం గ్రామం నందు గల వృద్ధ సేవాశ్రమం ను సందర్శించారు, సేవా ఆశ్రమాన్ని పరిశీలన చేసి ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులను మీకు ఆరోగ్యపరమైన సమస్యలు ఏమన్నా ఉన్నాయా, మీకు చట్టబద్ధమైన టువంటి సమస్యలు ఏవైనా ఉన్నాయా, ఈ ఆశ్రమంలో మీ ఆలనా పాలన సరిగా చూసుకుంటున్నారా అని వారితో మాట్లాడుతూ అక్కడ ఉన్నటువంటి మెనూ వారి వసతులను పరిశీలించడం జరిగింది, సేవాశ్రమం నడిపిస్తున్న వారితో మాట్లాడి,సీనియర్ సిటిజన్ల యొక్క ఆరోగ్యమును ఇతర వివరాలు అడిగి తెలుసుకుని వంట శాల ని పరిశీలించారు.అనంతరం న్యాయమూర్తి జి. రమేష్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సంగారెడ్డి జిల్లా మాట్లాడుతూ తల్లిదండ్రులు దేవుళ్ళతో సమానమని వారు మనకు మొదటి దైవమని, అమ్మానాన్నలు మనకు జన్మనిచ్చి పెంచి పెద్దచేసి ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకున్ని చేస్తుంది, అటువంటి దైవ స్థానం అయినటువంటి అమ్మానాన్నలను కొడుకులు కూతుర్లు వారి ఆలనా పాలన సరిగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, లేనియెడల సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం వృద్ధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వారి కుటుంబ సభ్యులైనటువంటి వృద్ధుల పట్ల ప్రేమానురాగాలను పంచి వారికి సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కొడుకులు కూతుర్లు వృద్ధ తల్లిదండ్రుల పట్ల అలసత్వం వహిస్తే కఠినంగా శిక్షించబడతారన్నారు. వృద్ధుల పట్ల ఉన్నటువంటి స్థిర చర ఆస్తులను వీరిని సరిగా చూడకుంటే సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం వీరి స్థిర చర ఆస్తులను తిరిగి వారికి చెందుతుంది అన్నారు.
ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి శ్రీ.బి.రమేష్, సేవాశ్రమం సంయుక్త కార్యదర్శి దుర్గా లక్ష్మి , లీగల్ సర్వీస్ సిబ్బంది మోహన్, వృద్ధులు పాల్గొన్నారు.

## సల్మాన్‌ఖాన్ 'కిక్ 2'.. అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ నటించిన హిట్ చిత్రాల్లో 'కిక్' ఒకటి. 2014లో విడుదలైన ఈ సినిమా సీక్వెల్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు పదేళ్ల తర్వాత చిత్ర నిర్మాత, దర్శకుడు సాజిద్ నదియావాలా 'కిక్ 2' అనౌన్స్‌మెంట్ చేశారు. 'సికందర్' (సల్మాన్ కొత్త చిత్రం) సెట్‌లో సల్మాన్‌ఖాన్ ఫొటోషూట్ జరిగిందని పేర్కొంటూ పోస్ట్ పెట్టారు. దీనిపై సల్మాన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మరిన్ని విషయాలు తెలియజేయమని కోరుతున్నారు. 2009లో రవితేజ హీరోగా నటించిన 'కిక్'ను ఆధారంగా చేసుకొని బాలీవుడ్‌లో 'కిక్' తెరకెక్కించారు. సల్మాన్‌ఖాన్, జాక్వెలిన్ ఫెర్నాడెంజ్ ప్రధాన పాత్రల్లో సాజిద్ నదియావాలా దర్శకత్వం వహించారు. యాక్షన్ కామెడీ ఫిల్మ్‌గా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం అందుకుంది. రూ.140 కోట్ల బడ్జెట్‌తో సాజిద్ దీనిని నిర్మించగా.. రూ.400 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు సినీ విశ్లేషకుల అంచనా. ప్రస్తుతం సల్మాన్‌ఖాన్ 'సికందర్' కోసం వర్క్ చేస్తున్నారు. రష్మిక కథానాయిక. ఎ.ఆర్.మురుగదాస్ దర్శకుడు. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.


## జాన్వీ నటన అద్భుతం.. అలా నటించడం కష్టం: అనన్యపాండే



కమర్షియల్ సినిమాలు చేయడం సులభం కాదన్నారు నటి అనన్యపాండే. తన తాజా చిత్రం 'కంట్రోల్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియాతో మాట్లాడుతూ ఆమె జాన్వీకపూర్ నటించిన 'దేవర' పస్తావన తెచ్చారు. 'దేవర'లో జాన్వీ పాత్ర నిడివి తక్కువ ఉందని కొందరు విమర్శించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అనన్య దీని గురించి మాట్లాడారు."కమర్షియల్ సినిమాల్లో నటించడం సులభమని ప్రేక్షకులు భావిస్తారు. కానీ, అలాంటి సినిమాల్లో నటించడం అనేది ఒక కళ. జాన్వీ ఇటీవల వచ్చిన 'దేవర'లో అద్భుతంగా నటించారు. ప్రత్యేకించి 'చుట్టమల్లే..' సాంగ్‌లో ఆమె హావభావాలు చాలా బాగున్నాయి. ఒకే సమయంలో డ్యాన్స్‌లో అన్ని ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం కష్టం" అని ప్రశంసించారు. ఇక తన కెరీర్ గురించి అనన్య మాట్లాడుతూ.. "కంట్రోల్'లో కొత్తగా ప్రయత్నించాను. యాక్షన్ చిత్రాలతో పాటు హారర్ సినిమాల్లోనూ నటించాలనుంది. స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు నేను ప్రేక్షకుడి కోణం నుంచి ఆలోచిస్తాను. దాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మినప్పుడే అంగీకరిస్తాను. నటీనటులు కొత్తగా ప్రయత్నిస్తేనే ఎదుగుదల ఉంటుంది. ప్రస్తుతం హాలీవుడ్ తరహా చిత్రాలు ఇక్కడ కూడా రూపొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు.అనన్య తాజా చిత్రం 'కంట్రోల్' విషయానికొస్తే.. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది అందుబాటులో ఉంది. ఇందులో అవస్థి పాత్రలో అనన్య నటించగా.. విహాన్ సుమత్ కీలకపాత్ర పోషించారు. మన జీవితాలు ఈ డిజిటల్ ప్రపంచం నియంత్రణలో ఉన్నాయా..? లేదా మనమే వాటిని నియంత్రిస్తున్నామా..? అనే ఆసక్తికరమైన అంశాలతో విక్రమాదిత్య మోత్వానే సైబర్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించారు.



## ఆసుపత్రి నుంచి సూపర్ స్టార్ రజనీకాంత్ డిశ్చార్జ్..




సూపర్‌స్టార్ రజనీకాంత్ తీవ్ర కడుపునొప్పితో సోమవారం (సెప్టెంబర్ 30న) అర్ధరాత్రి చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన రజనీకాంత్‌కు కార్డియాక్ క్యాథ్ ల్యాబ్‌లో ముగ్గురు వైద్య నిపుణుల బృందం శస్త్రచికిత్స చేసి స్టెంట్ వేశారు. మూడు రోజులు ఆస్పత్రిలోనే ఉన్న రజనీకాంత్ గురువారం అక్టోబర్ 3 తేదీ రాత్రి 11 గంటలకు చెన్నై ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.అయితే, రజనీకాంత్ గుండె నుంచి బయటకు వచ్చే ప్రధాన రక్తనాళంలో వాపు ఏర్పడింది. దీనికి ట్రాన్స్‌కాథెటర్ పద్ధతి ద్వారా వైద్యులు చికిత్స అందించి స్టెంట్ అమర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అభిమానులు, శ్రేయోభిలాషులు ఆస్పత్రిలో భరోసా నింపారు.కాగా ఈ ఆపరేషన్ ప్రక్రియ అంతా సజావుగా జరిగి ఇంటికి చేరుకోవడంతో.. రజినీ ఫ్యాన్స్ తో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు ఆనందంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సమయంలో రజనీ.. అభిమానులకు అభివాదం చేస్తూ ఇంటికి వెళుతున్న వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇకపోతే రజనీ తన ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న తర్వాతనే 'కూలీ' సినిమా షూటింగ్‌లో పాల్గొంటారని కోలీవుడ్ సినీ వర్గాల సమాచారం.రజనీకాంత్.. జై భీమ్ ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన లేటెస్ట్ మూవీ వేట్టయాన్. ఈనెల (అక్టోబర్ 10న) దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. లేటెస్ట్‌గా రిలీజైన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి మంచి టాక్ సొంతం వస్తోంది.

## అలియా.. 'ఆల్ఫా' రిలీజ్ డేట్ ఎప్పుడంటే!




అలియా భట్, శార్వరీ వాఘ్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఆల్ఫా'. శివ్ రావేల్ దర్శకత్వంలో ఇది రానుంది. బాలీవుడ్ అగ్ర నిర్మాణసంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్ దీన్ని నిర్మిస్తుండడంతో పాటు అలియా యాక్షన్ కోణాన్ని రుచి చూపించడానికి సిద్ధమవుతుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. తాజాగా దీని రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ స్పై యూనివర్స్‌లో రాబోతున్న మొదటి మహిళా గూఢచారి చిత్రంలో మునుపెన్నడూ చూడని భారీ యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. ఇందులో అనిల్‌కపూర్, బాబీదేవోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో బాబీ, అలియాలకు మధ్య భారీ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారట. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌ల సమక్షంలో యుద్ధపోరాట సన్నివేశాలను తీస్తున్నట్లు టాక్. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సెట్‌లో వీటిని చిత్రీకరిస్తున్నట్లు బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే ఇందులో అగ్ర కథానాయకుడు హృతిక్ రోషన్.. అలియా గురువు పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## పండగ తర్వాత బరిలోకి



రవితేజ కథానాయకుడిగా భాను భోగవరపు ఓ చిత్రం తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. ఆమధ్య ఈ చిత్ర యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో రవితేజ గాయపడటంతో షూటింగ్ తాత్కాలికంగా ఆగిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన తిరిగి కోలుకోవడంతో సినిమాని పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్ర బృందం. దీనిలో భాగంగా ఈనెల 14నుంచి ఈ చిత్ర కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించనున్నారని సమాచారం. సుదీర్ఘంగా సాగే ఈ షెడ్యూల్‌లో రవితేజతో పాటు ముఖ్య తారాగణంపై టాకీ పార్ట్ చిత్రీకరించనున్నట్లు తెలిసింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమాలో రవితేజ రైల్వే పోలీస్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) అధికారిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇది వేసవి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశముంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kabrueveningdaily9106@gmail.com